# ముగిసిన నవరాత్రోత్సవాలు



అమ్మవారిని పల్లకీలో ఊరేగిస్తున్న అర్చకులు, సిబ్బంది

బాసర, అక్టోబరు 24 : నిర్మల్ జిల్లా బాసరలో దసరా నవరాత్రోత్సవాలు సోమవారం ముగిశాయి. చివరి రోజు సరస్వతీ అమ్మవారు సిద్ధిదాత్రి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. దేవి నవ రాత్రి సందర్భంగా అమ్మవారిని పలువురు భక్తులు దర్శించుకున్నారు. ఉదయం పూర్ణాహుతితో ఉత్సవాలు ముగించిన అనంతరం అమ్మవారికి అభిషేకం అలంకరణ, మహా హారతి, తదితర కార్యక్రమాలు నిర్వహించి సాయంత్రం పల్లకీలో అమ్మవారి శోభాయాత్ర నిర్వహించారు. ఆలయం నుంచి బయలుదేరిన ఈ పల్లకీ గ్రామంలోని పలు వీధులగా ఉండా శోభాయాత్రగా కొనసాగింది.



సిద్ధిదాత్రి రూపంలో సరస్వతీ అమ్మవారు

# నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

- ఆదిలాబాద్ ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి

ఎదులాపురం, అక్టోబర్ 24 : ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, శాంతియుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నామని ఆదిలాబాద్ ఎస్పీ డీ ఉదయ్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ చౌరస్తా నుంచి 400 మంది బీఎస్ఎఫ్, జిల్లా పోలీస్ సిబ్బందితో కలిసి నిర్వహించిన ఫ్లాగ్ మార్చ్‌ను జెండా ఊపి ప్రారంభించారు. ఫ్లాగ్ మార్చ్ ఎన్టీఆర్‌చౌక్, వినాయక్‌చౌక్, మసూద్ చౌక్, దేవిచంద్‌చౌక్, అంబేద్కర్‌చౌక్, నేతాజీ చౌక్, మీదుగా స్థానిక బస్టాండ్ వరకు ముగిసింది. ఈ ర్యాలీలో కేంద్ర బలగాలైన రెండు కంపెనీల బీఎస్ఎఫ్ , ఆర్ఐ సిబ్బంది , స్పెషల్‌పార్టీ, క్యూఆర్టీ, హోంగార్డులతో కలిపి 400 మంది సిబ్బందితో ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధైర్యంగా ఓటు హక్కును వినియోగించుకోవాలనే ఉద్దేశంతో ఎన్నికల ఆదేశాల మేరకు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించామన్నారు. కార్యక్రమంలో బీఎస్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ సంజయ్, ఆదిలాబాద్ డీఎస్పీ వీ ఉమేందర్, సీఐలు కే సత్యనారాయణ, అశోక్, సైదారావ్, ప్రణయ్, ఎస్‌బీ ఎస్ఐ అన్వర్‌ఉల్‌హక్, ఎస్ఐలు విష్ణువర్ధన్, ముజాహిద్, నవీన్‌గౌడ్, కలీం, సిబ్బంది పాల్గొన్నారు.



ఎదులాపురం: ఫ్లాగ్‌మార్చ్‌లో ఆదిలాబాద్ ఎస్పీ, డీఎస్పీ, సీఐలు, ఎస్ఐలు

**శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా సహకరించాలి**

నిర్మల్ అర్బన్, అక్టోబర్ 24 : నిర్మల్ జిల్లాలో నవంబర్ 30న శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా ప్రజలు సహకరించాలని ఎస్పీ ప్రవీణ్ కుమార్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పట్టణ పోలీస్ స్టేషన్ నుంచి పారా మిలటరీ నిర్వహించిన ఫ్లాగ్ మార్చ్‌ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్షన్ కమిషన్ సూచనల ప్రకారం విధులు నిర్వహించాలని, రాబోయే శాసన సభ ఎన్నికల సందర్భంగా ఇప్పటి నుంచే సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై దృష్టి సారించామన్నారు. ఇందులో నార్మల్ పోలింగ్ కేంద్రాలు 590, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు136, మావోయిస్టు ప్రభావిత పోలింగ్ కేంద్రాలు 17 గుర్తించామని తెలిపారు. ఎవరైనా చట్ట విరుద్ధంగా ప్రవర్తించిన, గొడవలు సృష్టించాలని ప్రయత్నించిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. 18 సంవత్సరాలు నిండిన వయోజనులందరూ ఓటరుగా నమోదు చేసుకొని ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని అన్నారు. అనంతరం పట్టణంలోని గాంధీ చౌక్, బుధవార్‌పేట్, జామమసీద్, చింతకుంట వార్డుల గుండా మార్చ్ కొనసాగింది. కార్యక్రమంలో డీఎస్పీ గంగారెడ్డి, ఎస్పీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, సీఐ పురుషోత్తం చారి, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు రాం నిరంజన్, రమేశ్, రామకృష్ణ, ఎంటీవో వినోద్, ఎస్ఐలు, సాయుధ దళ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



నిర్మల్ అర్బన్ : ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్న సాయుధ బలగాలు

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★ రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆదిలాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

# నేడు దుర్గామాత నిమజ్జనం



రూట్ మ్యాప్‌ను పరిశీలిస్తున్న నిర్మల్ ఎస్పీ ప్రవీణ్ కుమార్

భైంసా, అక్టోబర్, 24 : దసరా శరన్నవరాత్రుల నేపథ్యంలో బుధవారం దుర్గామాతలను నిమజ్జనం చేయనున్నారు. గడ్డెన్న వాగు ప్రాజెక్టు వద్ద మున్సిపల్ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

**శోభాయాత్ర ఇలా..**

తహసీల్ కార్యాలయం ముందు భవాని చౌరస్తా వద్ద, సార్వజనిక్ దుర్గామాత మండలి వద్ద బుధవారం ఉదయం ఎమ్మెల్యే విఠల్ రెడ్డి, ఎస్పీ, ఏఎస్పీ, హిందూ ఉత్సవ సమితి సభ్యులు, ఇతర పార్టీల నాయకులు పూజలు చేసిన అనంతరం నిమజ్జన శోభాయాత్ర ప్రారంభించనున్నారు. అన్ని కాలనీల్లో కొలువుదీరిన దుర్గామాత విగ్రహాలతో ఆయా రహదారులలో మీదుగా గడ్డెన్నవాగు ప్రాజెక్టు వద్దకు చేరుకుంటాయి.

**పోలీసు బందోబస్తు**

దుర్గామాత నిమజ్జనోత్సవాన్ని పురస్కరించుకొని పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. ఎస్పీ, ఏఎస్పీలు ఇద్దరు, డీఎస్పీలు ముగ్గురు, సీఐలు 15, ఎస్ఐలు 27, పోలీసులు 400 మంది బందోబస్తులో పాల్గొననున్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో, ప్రార్థన మందిరాల వద్ద ఇప్పటికే పోలీసు పికెటింగ్‌లు ఏర్పాటు చేశారు. శోభాయాత్ర దారిలో ప్రధాన ప్రాంతాల్లో సీసీ కెమెరాల ద్వారా పట్టణ పోలీస్ స్టేషన్‌లోని కంట్రోల్ రూంకు అనుసంధానం చేశారు.

**రూట్ మ్యాప్ పరిశీలన**

భైంసా, అక్టోబర్, 24 : దుర్గామాత నిమజ్జన రూట్ మ్యాప్‌ను మంగళవారం నిర్మల్ ఎస్పీ ప్రవీణ్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. అంతేగాకుండా అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఆయన వెంట ఏఎస్పీ కాంతిలాల్ పాటిల్, పట్టణ సీఐ ఎల్ శ్రీను, ఎస్‌బీ సీఐ శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

# బతుకమ్మ ఆడేందుకు వెళ్తుండగా..

- బతుకమ్మ ఆడేందుకు వెళ్తుండగా రోడ్డు ప్రమాదం
- గుర్తు తెలియని వాహనం ఢీకొని ఇద్దరు బాలికలు మృతి

జన్నారం, అక్టోబర్ 24: మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని పొనకల్‌లో సోమవారం రాత్రి బతుకమ్మ ఆడేందుకు వెళ్తూ రోడ్డు ప్రమాదంలో ఇద్దరు బాలికలు మృతి చెందారు. వివరాల్లోకి వెళ్తే పాతపొనకల్ గ్రామానికి చెందిన పుప్పర్ల గంగన్న, లక్ష్మి దంపతుల కూతురు పుప్పర్ల రాహిత్య(15), తరాల సాగర్, జ్యోత్స్న దంపతుల కూతురు తరాల సాత్విక(18) స్నేహితులు. రాహిత్య, సాత్వికను గంగన్న తన బైక్ పై పొనకల్‌లో బతుకమ్మ వేడుకల వద్ద తీసుకెళ్తున్నాడు. చెక్కపెల్లి కుంటవద్ద గుర్తు తెలియని వాహనం వెనుక నుంచి వీరి ద్విచక్ర వాహనాన్ని అతి వేగంగా ఢీకొట్టింది. దీంతో ముగ్గురికి తీవ్రగాయాలయ్యాయి. వీరిని 108లో కరీంనగర్‌లోని ఓ దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ రాహిత్య,సాత్విక మృతి చెందినట్లు ఎస్ఐ సతీశ్ తెలిపారు. గంగన్నకు ప్రస్తుతం చికిత్స కొనసాగుతున్నది. సంతోషంగా పండుగను జరుపుకునేందుకే వీరిద్దరూ గ్రామానికి వచ్చారు. రాహిత్య చెన్నూర్ గురుకులంలో పదో తరగతి చదువుతుండగా, సాత్విక హైదరాబాద్‌లో లాంగ్‌టర్మ్ నీట్ కోచింగ్ తీసుకుంటున్నది. దీంతో గ్రామంలో విషాదం నెలకొంది. గంగన్న ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సతీశ్ తెలిపారు. బాధిత కుటుంబాన్ని ఖానాపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భుక్యా జాన్సన్ నాయక్, ఎంపీపీ మాదాడి సరోజన, జడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి గుర్రం రాజారాంరెడ్డి, సులువ జనార్దన్, కో ఆప్షన్ సభ్యుడు మున్వర్ అలీఖాన్, జిల్లా రైతు బంధు సమితి డైరెక్టర్ భరత్‌కుమార్ పరామర్శించారు.



సాత్విక మృతదేహం వద్ద రోదిస్తున్న కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న జాన్సన్‌నాయక్